## తండాల అభివృద్ధే ధ్యేయం

• సింగిరెడ్డి వాసంతి



ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

పెబ్బేరు, నవంబరు 22: గిరిజన తండాల అభివృద్దే వ్యవ సాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ద్యేయమని ఆయన సతీమణి వాసంతి అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండాలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. తండాలలో మౌలిక వసతుల కల్పనకు మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు. పెద్ద గ్రామపం చాయతీలతో సమానంగా అభివృద్ధి పనులు పూర్తి చేశారని, దీంతో నియోజకవర్గంలోని తండాల రూపురేఖలే మారిపోయాయని ఆమె తెలిపారు. అందుకే మరో పర్యాయం ఎమ్మెల్యేగా నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బుచ్చారెడ్డి, సర్పంచ్ గోపమ్మ, నాయకుడు లాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**గోపాల్‌పేట మండలంలో..**

గోపాల్‌పేట, నవంబర్ 22: మండలంలోని తాడిపర్తిలో బుధవారం మంత్రి నిరంజన్‌రెడ్డిని సతీమణి సింగిరెడ్డి వాసంతి స్థానికప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ఆమెకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి, ఎంపీపీ అడ్డాకుల సంధ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీటీసీ వనజ, జిల్లా గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షుడు చంద్రయ్య యాదవ్, రైతు బంధు మండల అధ్యక్షులు తిరుపతియాదవ్, మాజీ సర్పంచ్ పేరి లోకారెడ్డి, జోగు శాంతన్న మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల కోదండం, మహిళా కమిటీ అధ్యక్షురాలు జనుంపల్లి అనురాధ నాయకులు రాము పాల్గొన్నారు.



గోవర్ధనగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

## మరోసారి ఆశీర్వదించండి..

• ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

వీపనగండ్ల, నవంబర్ 22: కొల్లాపూర్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కారుగుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోవర్ధనగిరి, గోపల్‌దిన్నే, కల్వరాల, పుల్గర్‌చర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే బొల్లారం అడ్డరోడ్డు నుంచి పుల్గర్‌చర్ల తో పాటు మండల కేంద్రం నుంచి గోవర్ధనగిరి గ్రామం మీదుగా డబుల్ రోడ్డు , గామాల్లో సీసీ రోడ్లు వేశామన్నారు. 19 సంవత్సరాల నుంచి స్వభాల కోసం రాజకీయం చేస్తున్న వారి మాటలు నమ్మకుండా కారు గుర్తుకు ఓటు వేసి మండలంలో భారీ మెజార్టీ వచ్చేవిదంగా ప్రజలు ఆశీర్వాదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాశ్‌రావు, దారాసింగ్, మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ కమలేశ్వర్ రావు, నాయకులు తిరుపతమ్మ, సురేశ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శేఖర్, శివ పాల్గొన్నారు.

## ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలి

వనపర్తి టౌన్, నవంబర్ 22: వనపర్తి జిల్లా వ్యాప్తంగా జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌యాదవ్ పోలీసులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాల పరిధిలో ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ రక్షిత కే మూర్తి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో జరిగేలా, శాంతి భద్రతలకై కృషి చేస్తున్నామని, సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రజలతో మమేకమై పనిచేస్తున్నామన్నారు. తదితర విషయాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ అనంద్‌రెడ్డి, సీఐ మధుసుదన్, రత్నం, రామరాజు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

వనపర్తి రూరల్, నవంబర్ 22: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఎంపీడీవో సుదర్శన్ బుధవారం గుంతతండా పంచాయతీని సందర్శంచారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిని వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలక్కొన్న సమస్యలు, పారిశుధ్యం, ఉపాధిహామీ పనులు, నర్సరీల నిర్వహణ వంటివి పరిశీలించారు. మరీ ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## ఇంటింటి ప్రచారం

శ్రీరంగాపూర్, నవంబర్ 22: మండలంలోని శ్రీరంగాపూర్, నాగరాల, వెంకటపూర్, కంభాళాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న పథకాలు, ఇంటింటా వర్తించిన పథకాలు, ఆసరా పింఛన్లు, సీఎంఆర్ ఎఫ్, కల్యాణలక్ష్మి, రైతుబంధు, బీమా వర్తించిందా అంటూ మరోమారు లబ్ధిదారులకు గుర్తుచేశారు. రాష్టంలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిరంజన్‌రెడ్డిని రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధిచెప్పాలి

ఆత్మకూరు, నవంబర్ 22: కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్దిచెప్పాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని వివిధవార్డుల్లో వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో అసత్యాలు ప్రచారం చేస్తూ మోసపూరిత, మభ్యపెట్టే హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ఓట్లతో తరమికొట్టాలన్నారు. ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.




## భారీ మెజార్టీతో గెలిపించాలి

**మంత్రి నిరంజన్‌రెడ్డి కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్విని**



ఖిల్లాఘణపురంలో ప్రచారం చేస్తున్న మంత్రి కూతుళ్లు

ఖిల్లాఘణపురం, నవంబర్ 22: కారు గుర్తుకు ఓటు వేసి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్విని అన్నారు. బుధవారం మండలంలోని దొంటికుంటతండాలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణనాయక్, జెడ్పీటీసీ సామ్యనాయక్, సర్పంచు రాజునాయక్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తండావాసులు తదితరులు ఉన్నారు.

**పెద్దమందడిలో..**

పెద్దమందడి, నవంబర్ 22: వనపర్తి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బలిజపల్లి సర్పంచ్ జయంతి అన్నారు. బుధవారం మండలంలోని గట్లఖానాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశారని, కావున ప్రజలంతా మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డికి అవకాశం ఇచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్, నాయకులు హనుమంతు, బుచ్చన్న, శివశంకర్ తదితరులు ఉన్నారు.

## రెండోరోజూ హోమ్ ఓటింగ్

**జిల్లాలో 191 మంది ఓటు హక్కు వినియోగం**

వనపర్తి, నవంబర్ 22: వనపర్తి నియోజకవర్గంలో బుధవారం రెండవ రోజు హోం ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది.12 డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు,80 ఏండ్ల వయస్సు పైబడిన వారు హోమ్ ఓటింగ్ విధానంలో తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. బుధవారం 113 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. రెండు రోజులుగా కొనసాగిన హోమ్ ఓటింగ్ 334 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వినియోగించుకున్నారు.

### ఓటుహక్కు వినియోగించుకున్న 105 ఏండ్ల వృద్ధురాలు

ఖిల్లాఘణపురం, నవంబర్ 22: మండలంలోని వసరంతండాకు చెందిన సాజినీబాయ్ (105)ఓటుహక్కు వినియోగించుకొని ఓటర్లకు ఆదర్శంగా నిలిచారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోలేని వారికి కేంద్ర ఎన్నికల సంఘం నూతనంగా హోం ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీంతో మండలంలోని వృద్ధులు, వికలాంగులు తదితర ఓటుహక్కు వినియోగించుకోలేని వారు దరఖాస్తు చేసుకోగా వసరంతాండకు చెందిన 105ఏళ్ల వృద్ధురాలు సాజినీబాయ్‌కి హోం ఓటింగ్ అవకాశం కల్పించారు. దీంతో బుధవారం తన ఓటుహక్కును వినియోగించుకొని ఆదర్శంగా నిలిచింది. కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ విధానాన్ని తీసుకురావడంతో తన ఓటుహక్కును ఇబ్బందులు లేకుండా వినియోగించుకున్నానని సాజినీబాయ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి దిష్టిబొమ్మ దహనం

వనపర్తి,నవంబర్ 22: మండలంలోని మెంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులను కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి విస్మరించడం సరైనది కాదని బుధవారం గ్రామంలో మెగారెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను కాదాన్ని రాజకీయం చేస్తే ఈ నెల 30 న జరుగు ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకొవాల్సి వస్తుందని హెచ్చరించారు. మండలంలోని కొంత మంది వలసల నాయకులను నమ్మి రాజకీయం చేస్తే కాంగ్రెస్ నాయకులు నీకు సరైన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.